# కల



చచ్చిపోతావా? ... దేనికి? ... హాఁ! ఓస్, ఇంతేనా! బాధ మరిచిపోవాలి. భవిష్యత్తుని స్మరించుకోవాలి. అంతే! అంతే!

"రాత్రి నాకో చక్కటి కలొచ్చింది, కాంతం! నేను చచ్చిపోతున్నాను. ఓ రాజకుమారు డొచ్చి ..."

"పోదూ. నీ కెప్పుడూ పిచ్చి కలల గోల. నాలుగు డబ్బు రావాలన్న ధ్యాసే ఉండదు." విసుక్కుంది కాంతం.

తను నవ్వుకుంది. ఆ నవ్వులో విషాదం లేదు. తన కల ఎవరూ నమ్మరనే బాధలేదు. కేవలం నిర్లిప్తత.

"ఇదుగో, రాజమ్మా!"

"ఏమిటా పేరుతో పిలొద్దన్నాను."

"పోన్లే రాణీ! కల లెప్పుడూ నిజం కావే."

"నాకు ఆ కల తెల్లవారుజాము వొచ్చింది."

"తెల్లవారుజాము వొచ్చినా సరే, తారి పొద్దు వేళప్పుడు వొచ్చినా సరే — కల కలే, జీవితం జీవితమే."

"పోదూ చెప్పొచ్చావ్. ఎలాగైతే నువ్వూ చదివావులే అఘోరిస్తావు!"

"చదువు ప్రసక్తి దేనికే? వాస్తవం చెబుతున్నాను. మా అమ్మాయి తేనమ్మం దగ్గ పూరా పూర్తి చెయ్యక పోయినా, ఆ రిక్షా వాణ్ణి కట్టుకోడానికి కొప్పుకో కూడదూ?"

"ఇదుగో కాంతం, నే నెవరను కున్నావ్. జాగ్రత్తగా మాట్లాడు."

"అబ్బ! నీ పిచ్చి ముదురుతోందే!!"

"అదిగో, మళ్ళా అదే ధోరణి."

"నువ్వెన్ని చెప్పినా, నే నాగేదలే నీ ముందు వాగేసి పోతాను. నువ్వు అమాయకపు పిల్లవి. అర్థం పర్థం లేదు. నలుగురి నెలా మెప్పించాలో అసలు తెలీదు. అనకూడదు గానీ, నువ్వు నల్లగా ఉంటావు. నీ పదో క్లాసు చదువు ఎవరి క్కావాలి? వాళ్ళ కందం కావాలి. అన్నీ నా కొన్ని కష్టాలు. అంతే. తరవాత వాళ్ళిష్టం, నువ్వైనా సరే. మా అమ్మ రాజవంశంలో పుట్టినా, ఇప్పుడు చేసే పనేమిటి? అది. కాబట్టి నిన్నే రాజా వచ్చి పెళ్ళికి వచ్చాడు. ఆలోచించుకో. చీకటి పడుతోంది. నేను దీపం వెలిగించు కోవాలి" అని లేచి వెళ్ళింది కాంతం.

తను అలా నిరసంగా పడుకుని పోతున్న కాంతం వంకే చూస్తూ ఉండి పోయింది. ఈ ఇంటికి వచ్చిన కొత్తలో ఎంత అందంగా ఉండేది కాంతం! పాపం, ఎలా అయిపోయింది? కాగిపోయిన పచ్చి మట్టి బొమ్మలా! కొత్త రోజుల్లో పదిమంది చూసేయ్య లేనే గాని లోని కడుపు పెట్టి నిచ్చేది కాదు కాంతం. మరి ఇప్పుడో? పాపం! కాంతం ముఖం మొదటైనా చూస్తున్నారా? ఆ రోజుల్లో మ్యాటినీలకు కుర్రాళ్ళకి రాత్రి రాణి కదూ కాంతం! పాపం, స్వానుభవంతో చెబుతూంది. తను భవిష్యత్తులో నాలా దక్షిణావర్త ప్రయాణం గడపాలట.

అందుకే ఇప్పుడే మొత్తుకుంటుంది కాంతం. తను అందంగా ఉండేదట. తనకి అప్పుడప్పుడు వచ్చే గుండెనొప్పి గురించి ఎప్పుడు తెలుసో ఈ కాంతానికి! 'నీ ఆరోగ్యం మంచిది కాదే. అందుకే ఆ రిక్షావాణ్ణి కట్టుకో' అంటుంది. కాని, ఎలా? తనా సాహసం చెయ్యగలదా? తన తియ్యటి కల? అసలు తన కులమేమిటి? తన తాత ముత్తాతల చరిత్ర ఏమిటి? తన తండ్రి యుద్ధంలో పని చేశాడు. యుద్ధంలోనే పోయాడు. తన ముత్తాత ఆ ఇంగ్లీషు వాళ్ళ కాలంలో గుర్రాల మీద తిరిగేవాడు. తాతగారు రైల్లో ప్రయాణం చేస్తుంటే ఆయన స్టేషను అనుకుంటే అక్కడ ఆపే వారట రైలు బండి. ప్రతి ఉత్సవమూ ఓ సాంప్రదాయంగా ఆయన సొత్తు ఉండేదట. కొన్ని పందల ఎకరాలకి ఆయన అధిపతులు. సుస్యం ప్రాంతాల్లో వరదల సమయాల దీక్షలుండే వట. ఓ సారి ఓ కొండ గుహల మీద ఆయన చెయ్యేస్తే అది కరిగిందట. అప్పట్నుంచి ఆయన వరసుమువుతూ వచ్చాడట చివరికి తన తండ్రికి ధైర్య సాహసాలు, స్వేచ్ఛా ప్రవృత్తి! ఆస్తులు పోయినా, ఎంత స్వాతంత్ర్యం పోరాడి కొంత కీర్తి, గతంలో కథలూ మిగిలాయట. 'ఒకడికి నేను గులాము నౌకరికి కాను. నా శరీరంలో ప్రవహించేది నా తాత ముత్తాతల రక్తం. అందుకే నేను యుద్ధంలోకి పోతాను. యుద్ధంలోనే చస్తాను. ఇదే నా తుది నిర్ణయం' అంటూ మిలిటరీకి వెళ్ళిపోయాడట తన తండ్రి.

ఈ కథలన్నీ తన చిన్నప్పుడు అమ్మ చెబుతూంటే తన రక్తం ఉప్పొంగేది.

# వంశి

ఎప్పటికైనా ఓ రాజకుమారుడే వచ్చి పెళ్ళి చేసుకుంటాడు అనే దృఢమైన నమ్మకం తనకి. దానికి తగ్గట్టు తన కలల్లోకి అందమైన ధనవంతులూ, యువరాజులూ వస్తుంటారు.

భారత దేశానికీ, మరో శత్రు రాజ్యానికీ యుద్ధం ముమ్మరంగా సాగే రోజులవి. తన తండ్రి నుంచి ఉత్తరం కోసం ఎదురుచూస్తూంది. 'నాన్నొస్తారా! నాకు నైలాన్ గాజులు, రబ్బరు బూట్లు, చలి కోట్లు తెస్తారు' అంటూ మురిపించేది అమ్మ. ఆ రోజు వర్షం కురుస్తూంది జోరున. పోస్ట్‌మన్ తెచ్చిన కేబుల్ విప్పింది అమ్మ — ఆత్రతతో, అంతకు మించిన ఉత్సాహంతో. పోస్ట్‌మన్ కేబుల్‌గ్రామ్ చదివాడు. అంతే. అమ్మ కూలిపోయింది. నిలువెల్లా వణికిపోయింది. అది విని నమ్మటం లేదు. నాన్న పోయారంటే అప్ప వాళ్ళమీద విరుచుకు పడుతూంది.

కొన్నాళ్ళు గడిచాయి. ఆ తరవాత ఈ ఊరు వచ్చేశారు అమ్మా, తనూ. రోజూ ఇంటికి ఒకాయన వస్తుండేవాడు. కొన్నాళ్ళకి ఆయన రావటం మానేశాడు. ఇంకో వ్యక్తి రావటం మొదలెట్టాడు. ఇలా కొంతకాలం. ఆ తరవాత అమ్మ ఈ ఇంటి కొచ్చింది. అప్పట్నుంచి ఇప్పటి వరకూ ఇక్కడే. ఇక్కడ ఆగుగు రంటూ రొస్తుండూ. ఇద్దరు ముగ్గురు బయటి ఊళ్ళలో వారం పది రోజులుండి వచ్చి, డబ్బు బాగా సంపాదించు కొస్తారు. శాశ్వతంగా ఇక్కడే ఉండే వాళ్ళలో అమ్మ ఒకత్తె. అమ్మెప్పుడూ బయటి ప్రపంచాన్ని చూడదు. ఎప్పుడూ ఆ చీకటి గదిలోనే, మంచం మీదనుంచే.

• • •

"ఏమిటి రాణీ, కలలు కంటున్నావ్?" కాంతం మళ్ళీ పిల్చింది.

"కల కాదు"

'ఆలోచిస్తున్నావా? అదీ—ఇప్పుడు వచ్చావ్ నావు.'

"ఇప్పుడు నీకు నేను నచ్చానా?"

"ఓ ... చూడు, రాణీ! పెద్దవాళ్ళని మరిచిపోవాలి. భవిష్యత్తును గురించి మత్తుగా కలలు కనాలి."

"మా రాజా ఇదే చెప్పాడు."

"ఇంకా చెప్పవలసి ఉంటాడు. ఈ లోపున నీవు మెలుకువ వచ్చేసి ఉంటుంది"

"నా రాజా చెప్పేదేది నువ్వు చెప్పరాదూ!"

"చెబుతాను. ఏమిటంటే .. రేపు గురించి ఆలోచిస్తూ ముసలాళ్ళు, సంతోషిస్తే కొందరుంటారు. కానీ, కర్తవ్యం మరచిపోతారు. భవిష్యత్తులో మనం సుఖీభవులం కావాలంటే దానికి కారణభూతు లెవరు? మన కృషి ఎంత వరకు? అది ... అది ఆలోచించాలి."

"ఏ! నా రాజైతే ఇలా చెప్పడు. ఏదో లోకాన్ని చిన్న చిన్న అర్థాలకు పోదాను మేడలో. ఆనందరకు ఏకీకృతం—ఏం!! అంటాడు" అంది రాణి.

"అలా చెప్పే వాడు అందుకే తారస పడడు, రాణీ!"

"పో ... నాకేం చెప్పకు." తోసేసింది రాణి.



"ఏమర్మ!" తెల్లనారుఱామువ సీట్లో వేసిన విస్నటి వవంతి పూల దండ జడలో తురుముకుని వెళ్ళిపోయింది కాంతం.

* * *

"మా ఆవిడ కేదో రోగం. ఈ మధ్య శానిటోరియంలో చేర్పించాను. నే నెవర్నో ఏమిటో మీకు పూర్తిగా తెలుసు. మా రాణిని రాణిలాగే చూసుకుంటాను. మా రాణికి రాత్రుళ్ళు తియ్యటి కలలొస్తాయట — రాజు కావాలంటుంది. ఆ కలల్ని నిజం చేస్తాను" అన్నాడతను రాణీ తల్లితో.

"బాబూ! తమలాంటోళ్ళు నాలాంటి నిక్కృష్టపు బ్రతుకు బ్రతికే దాని కూతుర్ని అడగడమే పది వేలు. కానీ, బాబూ! ఓ విషయం అడగడానికి సందేహిస్తున్నాను."

"ఏమిటో?" అతను కాస్త ఉత్సాహంగా తలెత్తాడు.

"మీకా పెళ్ళి, బాబూ! ఎలాగా శాశ్వతం చేసుకుంటా నంటున్నారుగా!!"

"అనడ మేమిటి? నిజం."

"నిజం అంటున్నారుగా?"

"అయ్యో! మళ్ళీ మొదటికే? మన మాటకి శోకాలు."

"మూడు ముళ్ళూ వెయ్యండి, బాబూ!"

"పెళ్ళా? పెళ్ళికి ఒప్పుకోదు సమాజం. శానిటోరియంలో ఉన్న మా ఆవిడ మళ్ళీ వస్తే నా ఉద్దేశ్యం? అమ్మో! అది నే చస్తేగానీ వదలదు."

"నా కూతురు పల్లెగా ఉంటుంది, బాబూ!"

"పల్లెగా ఉన్న వాళ్ళలోనే గొప్ప అందం ఉంటుంది. అది తరగని సౌందర్యం."

"సర్లే, బాబూ! పెళ్ళి వదులుదాం."

"మళ్ళీ అడగడమెందుకూ? కన్న దానిని ఏదో కాస్త చదివించి ఇంత దాన్ని చేశావ్ — నీ కడుపు తీరుతుందా?"

"చాలు లెండి, బాబూ! దానికి గొప్ప స్వేచ్ఛ ఇచ్చాను."

"సర్లే. కూర్చోండి. నాకు పొలం బరు బండికి టైమవుతోంది." తొందర పెట్టాడతను.

"ఇదిగో, రాణీ! నీ రాజొచ్చాడు" అంటూ పిలిచింది కాంతం.

"రాజా? నా రాజా?!" ఆనందోత్సాహంతో గంతులేసింది రాణి.

"అవును. నీ రాజే."

"ఏడీ, ఎక్కడ? నాకు తెలుసు, కాంతం, నా రాజొస్తాడని చెప్పలే?" అంటూ బయటికి పరుగెత్తింది రాణి.



"ఇతడునే నీ రాజు." కాంతం అంది.

అతని కేసి ఆశ్చర్యంగా చూసింది రాణి. అలా కొన్ని క్షణాలు చూసి తల వంచేసింది. "ఊహూఁ నా రాజిలా ఉండడు" అంటోంది నిర్భయంగా, నిర్మొహమాటంగా.

"ఏమిటే నీ గోల? ఎవరికి రైలుకి టైమవుతోంది." అతను చిరచిర లాడాడు.

"తప్పమ్మా. అలా అనకూడదు. లే... లేచి బట్టలూ అవీ సర్దుకో" అని తల మీద చెయ్యేసింది రాణి అమ్మ.

"ఊహూఁ. నా రాజు కాదంటే విన వడేం మీకు? నా రాజెలా ఉంటాడని! పట్టుబట్టలు కట్టుకుంటాడు. మంచి గంధం పూసుకుంటాడు. నుదుట కళ్యాణ తిలకం. బుగ్గన కాటుక దిద్దిన చుక్క. పల్లకీలో వస్తాడు. ఇడు నా రాజంటావేమిటి? నా రాజు పల్లకీ మోసే బోయిల్లో ఒకడేమో కనుక్కోండి."

ఆ వ్యక్తి ముఖాన్ని తొక్కినట్టు తేలి పడ్డాడు. తెప్పరిల్లాడు. రాణి కళ్ళలోకి చూశాడు. ఆ కళ్ళలో ఏదో అద్భుత శక్తి ఉన్నట్టు మెరుస్తోంది. మెల్లగా లేచాడు. వెళ్ళిపోయాడు.

• • •

"రాత్రి నా రాజొచ్చాడు, కుసుం! ఎలా ఉన్నాడనుకున్నావ్? అచ్చం, రాజకుమారుల్లానే ఉన్నాడనుకో. పల్లకీ అదిగో. మన వీధంతా — మురిక్కాలువ లేదూ? దాని పక్క ఎర్ర కంకర రోడ్డు మీద దించారు బోయీలు. ఆ బోయీలేమో మన ఎదురింటి వేప చెట్టు అరుగుల మీద కునుకుపాట్లు పడుతున్నారు. నిన్న రాత్రంతా యుద్ధం చేసి దండెత్తిన ఆ పక్షపు భాగాన్నంతా కొల్లగొట్టు కొచ్చాడు."

"రాజేమిటే, రాజ్యమేమిటి? రాజు లెప్పుడో చట్టంలో కలిసిపోయారు. వాళ్ళ కోటలన్నీ కూలిపోయాయి తెలుసా?" అంది, కొత్తగా ఆ కొంప కొచ్చిన కుసుం.

"ఓహ్! పక్షపు ఆ సేన సమస్తం రాణీ. ఏమి ... ఆ ఆ ... పక్షపు సేన రాజ్యాన్ని కొల్లగొట్టు కొచ్చా [illegible] ఎంత దానం చేస్తున్నాడో?"

తను చెప్పేదంతా విస్తుపోతూ వింటున్న కుసుమ్ని అప్పుడే వచ్చిన కాంతం— "మళ్ళీ మొదలెట్టావా? ఛీ ఛీ. ఇప్పుడు మూడు సార్లు వచ్చాడు. సాయంత్రానికి ఇక్కడ చీర కొనుక్కుంటూ వస్తాడుగా!" అంటూ కసురుకుంటోంది.

"రాజా, రాజ్యం ఉండడేమిటే రాణీ?" కుసుం ఇంకా ఆ భ్రాంతి నుంచి తేరుకోలేదు.

"ఉన్నా కుటుంబే." ఠీవిగా చెప్పింది కాంతం.

"కుసుం! నీ మాటలకు ఈర్ష్యపడ్డావు మహా!"

"పిచ్చెక్కిందిలే నీ బుర్ర" అని మళ్ళీ ముందుకు తోసింది కాంతం.

• • •

"నా రాజు రాడు. నేను పిలవాలే వస్తాడు" అని చీటి వ్రాసి, అదు మాత్రం మింగి, ఇత్తడి చెంబుడు నీళ్ళు తాగి బయట వస్తున్న రెండు చెంబుల ఉమ్మి తిరిగి రాణి.

మరి కొన్ని క్షణాలకి రాణి ప్రాణం ఎక్కడికి పోయిందో పోయింది— ఇంత మంది మనిషి కూడా పోలేదు. రాణి కోసం అప్పుడే ఏడుస్తోంది. ఆఖరి క్షణాల్లో కూడా రాజుకోసం వెదుకుతున్నట్టే తెరుచుకుని ఉంది — రాణి కళ్ళు పైకి మళ్ళాయి. పేర్లు మారుతూనే ఉన్నాయి.

• • •

శ్మశానంలో రాణి శవం ఎర్రగా, పచ్చగా కాలుతోంది.

ఎవరో పెద్దమనిషి పరధ్యానంగా వస్తూ అక్కడ నిలబడి శవాన్ని చూస్తూ ఏడుస్తున్న వ్యక్తిని చూసి ఆగి, దగ్గరగా వెళ్ళి, "ఓహ్! ఏడుస్తున్నా వేం? ఎవరున్నారు?" అన్నాడు.

"రాణి."

"రాణా! రాణేది?"

"అదుగో."

"అయ్యో, అదేం? రాణి అలా కాలి పోతోంది?"

"ఆలస్యమయిందిగా !!!" ★